# జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

### మూలధన మార్కెట్

**1.** దేశంలో దీర్ఘకాలిక మూలధనం అందించే వ్యవస్థ ఏది?

1) ద్రవ్య మార్కెట్  2) ఆర్‌బీఐ  3) ఎస్‌బీఐ  4) మూలధన మార్కెట్

**2.** ప్రభుత్వ సెక్యూరిటీల మార్కెట్‌కు ఉన్న మరో పేరు....

1) సిల్వర్ మార్కెట్  2) గోల్డ్ మార్కెట్  3) బ్లూచిప్ మార్కెట్  4) గిల్ట్ ఎడ్జ్‌డ్ మార్కెట్

**3.** పాత ఇష్యూల మార్కెట్ అని దేన్ని అంటారు?

1) స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు  2) లీజింగ్ కంపెనీలు  3) మర్చంట్ బ్యాంక్‌లు  4) వెంచర్ క్యాపిటల్ సంస్థలు

**4.** ఏయే మార్కెట్లలో పారిశ్రామిక సెక్యూరిటీ మార్కెట్లు పని చేస్తాయి?

ఎ) కొత్త ఇష్యూల మార్కెట్  బి) పాత ఇష్యూల మార్కెట్

సి) వెంచర్ క్యాపిటల్ మార్కెట్  డి) మ్యూచువల్ ఫండ్స్

1) ఎ, బి, సి  2) ఎ, బి, మాత్రమే  3) బి, సి, డి  4) సి, డి మాత్రమే

**5.** కిందివాటిలో విత్త మధ్యవర్తిత్వ సంస్థలుగా ఉండేవి ఏవి?

ఎ) మర్చంట్ బ్యాంకులు  బి) మ్యూచువల్ ఫండ్స్  సి) లీజింగ్ కంపెనీలు  డి) వెంచర్ క్యాపిటల్

1) ఎ, బి, సి మాత్రమే  2) సి, డి మాత్రమే  3) ఎ, బి, సి, డి  4) ఏదీకాదు

**6.** డిమాండ్ చేసినప్పుడు చెల్లించాల్సిన బిల్లులు ఏవి?

1) కాల పరిమితి బిల్లులు  2) డిమాండ్ బిల్లులు  3) వ్యాపార బిల్లులు  4) ఏదీకాదు

**7.** బిల్లులో రాసిన కాలం గడిచిన తర్వాత చెల్లించే బిల్లులను ఏమంటారు?

1) డిమాండ్ బిల్లులు  2) వ్యాపార బిల్లులు  3) కాల పరిమితి బిల్లులు  4) అన్నీ

**8.** కిందివాటిలో వ్యాపార లావాదేవీలకు చెందిన బిల్లులు ఏవి?

1) దేశీయ బిల్లులు  2) విదేశీ బిల్లులు  3) వ్యాపార బిల్లులు  4) ఏదీకాదు

**9.** ద్రవ్య / విత్త బిల్లులకు ఉన్న మరో పేరు ఏమిటి?

1) సర్దుబాటు బిల్లులు  2) క్లియరెన్స్ బిల్లులు  3) 1, 2  4) ఏదీకాదు

**10.** దేశీయ వ్యాపారానికి ద్రవ్యం సమకూర్చే బిల్లులు ఏవి?

1) దేశీయ బిల్లులు  2) విదేశీ బిల్లులు  3) అంతర్జాతీయ బిల్లులు  4) ఏదీకాదు

**11.** అంతర్జాతీయ వ్యాపారానికి పరపతిని సమకూర్చే ఎగుమతి, దిగుమతి బిల్లు అని దేన్ని అంటారు?

1) స్వదేశీ బిల్లు  2) విదేశీ బిల్లు  3) వ్యాపార బిల్లు  4) ఏదీకాదు

**12.** కిందివాటిలో నాణేల ముద్రణ కేంద్రం లేని ప్రదేశం ఏది?

1) ముంబయి  2) కోల్‌కతా  3) నోయిడా  4) రాయ్‌పూర్

**13.** ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్ ఎక్కడ ఉంది?

1) నాసిక్  2) బెంగళూరు  3) హరియాణా  4) ఏదీకాదు



R-21-7-15

**14.** దేశంలో సెక్యూరిటీ పేపర్‌ను ఎక్కడ తయారు చేస్తారు?

1) హోషంగాబాద్ 2) బస్తర్ 3) ఔరంగాబాద్ 4) ఏదీకాదు

**15.** భారతదేశంలో ముద్రణ కేంద్రాలు (కరెన్సీ, నాణేలు) నిర్మాణంలో ఉన్న ప్రాంతాలు ఏవి?

1) మైసూరు, సాల్బోని 2) డెహ్రాడూన్, కులుమనాలి

3) హైదరాబాద్, ఛత్తీస్‌గఢ్ 4) ఏదీకాదు

**16.** MODVAT ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1985 – 86 2) 1983 – 84 3) 1986 – 87 4) 1988 – 89

**17.** బహుమతి పన్నును ఎప్పటి నుంచి ప్రారంభించారు?

1) 1951 2) 1952 3) 1953 4) 1954

**18.** సంపద పన్నును ప్రారంభించిన సంవత్సరం .......

1) 1951 2) 1956 3) 1958 4) 1957

**19.** వడ్డీ పన్నును ప్రారంభించిన సంవత్సరం ......

1) 1951 2) 1957 3) 1967 4) 1980

**20.** కార్పొరేషన్ పన్నును ఎప్పటి నుంచి ప్రారంభించారు?

1) 1961 – 62 2) 1964 – 65 3) 1965 – 66 4) 1970 – 71

**21.** ఆదాయపన్నును శాశ్వతంగా విధించడం ఎప్పటి నుంచి ప్రారంభించారు?

1) 1880 2) 1860 3) 1886 4) 1871

**22.** 'మహారత్న హోదా' అనే భావనను ఏ సంవత్సరం నుంచి ప్రారంభించారు?

1) 2001 2) 2002 3) 2004 4) 2009

**23.** మహారత్న హోదా పొందిన కంపెనీలు ఎన్ని?

1) 8 2) 7 3) 9 4) 11

**24.** మహారత్న హోదా పొందిన PSU లకు పెట్టుబడుల్లో స్వయం నిర్ణయ అధికారం ఎంత మేరకు ఉంటుంది?

1) రూ. 1,000 కోట్లు 2) రూ. 8,000 కోట్లు 3) రూ. 8,800 కోట్లు 4) రూ. 5,000 కోట్లు

**25.** ఓఎన్‌జీసీని ఎక్కడ ఏర్పాటుచేశారు?

1) డెహ్రాడూన్ 2) ముంబయి 3) గుజరాత్ 4) కోల్‌కతా

**26.** ఐఓసీఎల్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 1961 2) 1962 3) 1963 4) 1964

**27.** కోల్ ఇండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

1) దాద్రానగర్ 2) ధన్‌బాద్ 3) సింగరేణి 4) కోల్‌కతా

**28.** స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాను స్థాపించింది ......

1) దిల్లీ – 1954 2) దిల్లీ – 1964 3) ధన్‌బాద్ 4) ఏదీకాదు

**29.** భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌ను ఎక్కడ స్థాపించారు?

1) దిల్లీ 2) ముంబయి 3) బెంగళూరు 4) ఏదీకాదు

**30.** గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 1984 2) 1994 3) 1965 4) 1990

**31.** నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) ను ఎప్పుడు స్థాపించారు?

1) 1971 2) 1972 3) 1975 4) 1977

**32.** కిందివాటిలో మహారత్న హోదా పొందిన ఏ సంస్థ దిల్లీలో లేదు?

1) ఓఎన్‌జీసీ 2) గెయిల్ 3) ఎన్‌టీపీసీ 4) సెయిల్

**33.** కిందివాటిలో 1954లో స్థాపించిన సంస్థ ఏది?

1) సీఐఎల్ 2) సెయిల్ 3) ఎన్‌టీపీసీ 4) భెల్

**34.** ఫిషర్ తెలిపిన ద్రవ్యరాశి సమీకరణం ఏది?

1) MV = PT 2) MV = PKT 3) M = PKR 4) ఏదీకాదు

**35.** M = PKR అనే ద్రవ్యరాశి సమీకరణాన్ని తెలిపింది ఎవరు?

1) ఫిషర్ 2) మార్షల్ 3) పిగూ 4) ఎవరూకాదు

**36.** మార్షల్ తెలిపిన ద్రవ్యరాశి సమీకరణం ఏది?

1) M = PKR 2) M = PKY 3) M = PKJ 4) MV = PK

**37.** నేషనల్ హౌజింగ్ బ్యాంక్ ఏ రంగంలో శిఖరాగ్ర సంస్థ?

1) గ్రామీణాభివృద్ధి 2) గృహరంగం 3) బ్యాంకింగ్ రంగం 4) ఏదీకాదు

**38.** మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎవరు?

1) కె.సి. నియోగి 2) సంతానం 3) చందా 4) రాజమన్నార్

**39.** 14వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎవరు?

1) వై.వి. రావు 2) వై.వి. రెడ్డి 3) వై.వి. రాజు 4) ఎవరూకాదు

**40.** 14వ ఆర్థిక సంఘం సిఫారసులు అమలులో ఉండే కాలం .......

1) 2015 – 2017 2) 2015 – 2020 3) 2010 – 2015 4) 2015 – 2018

**41.** రంగరాజన్ ఎన్నో ఆర్థిక సంఘానికి అధ్యక్షుడు?

1) 12 2) 13 3) 8 4) 6

**42.** కిందివాటిలో 'కనీస ధరలు' అనే అంశంపై ఏర్పాటు చేయని కమిటీ ఏది?

1) హనుమంతరావు కమిటీ 2) అలగ్ కమిటీ

3) అబిద్ హుస్సేన్ కమిటీ 4) రంగాచారి కమిటీ

**43.** 14 బ్యాంకులను ఎప్పుడు జాతీయం చేశారు?

1) 1935 2) 1949 3) 1969 4) 1980

**44.** సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఏర్పాటైన సంవత్సరం?

1) 1966 2) 1977 3) 1988 4) 1999

**45.** MRTP చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1961 2) 1962 3) 1966 4) 1969

**46.** పారిశ్రామిక ఖాయిలా చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1965 2) 1985 3) 1966 4) 1961

**47.** పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం (IDA – 1951) పై ఏర్పాటైన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?

1) హజారే 2) దత్ 3) కార్వే 4) రాఘవన్

**48.** 'సెబీ'ని సిఫారసు చేసిన కమిటీ ఏది?

1) షేర్వాని కమిటీ 2) దత్ కమిటీ

3) భూతలింగం కమిటీ 4) వాంచూ కమిటీ

**49.** సరళవేతనాలు అనే భావనను తెలిపింది ఎవరు?

1) ఎ.సి.ఫిషర్ 2) ఎ.సి.పిగూ 3) స్మిత్ 4) ఎవరూకాదు

**50.** జనాభా సిద్ధాంతాన్ని తెలిపింది ఎవరు?

1) ఫిషర్ 2) మాల్థస్ 3) జాన్సన్ 4) ఎవరూకాదు

**51.** కిందివాటిలో షుంపీటర్ తెలిపిన భావన ఏది?

1) వినియోగ కల్పనలు 2) పెట్టుబడి కల్పనలు 3) నవ కల్పనలు 4) అన్నీ

**52.** ద్రవ్యోల్బణ విరామం అనే భావన ఎవరిది?

1) జె.బి.సే 2) జె.ఎం.కీన్స్ 3) రాబర్ట్ 4) ఎవరూకాదు

**53.** అభిలషణీయ జనాభా సిద్ధాంతాన్ని తెలిపింది ఎవరు?

1) ఎడ్వర్డ్ వెస్ట్ 2) జాన్సన్ ఎడ్వర్డ్ 3) మాల్థస్ జెనీస్ 4) ఎవరూకాదు

**54.** 'వ్యాపార చక్రాల సిద్ధాంతం' అనే గ్రంథ రచయిత ....

1) కెనాన్ 2) మీనన్ 3) కేలస్కి 4) ఎవరూకాదు

**55.** పర్యావరణ ద్వంద్వతను తెలిపింది ఎవరు?

1) బోకె 2) గాసిన్ 3) గ్రీన్ 4) మింట్

**56.** శ్రమ విభజన ప్రాధాన్యాన్ని తెలిపింది ఎవరు?

1) స్మిత్ 2) హెన్సన్ 3) మిట్టల్ 4) ఎవరూకాదు

**57.** ఉపాంత మూలధన సామర్థ్యాన్ని గురించి వివరించింది ఎవరు?

1) కీన్స్ 2) రాబర్ట్ 3) హెలెన్ 4) బోకె

**58.** 'పారిశ్రామిక సేన' (Industrial Reserve Army) గురించి పేర్కొన్నది ఎవరు?

1) మార్షల్ 2) మార్క్స్ 3) నైనాల్ 4) ఎవరూకాదు

**59.** ఆర్థికాభివృద్ధికి కనీస కృషి చేయాలని తెలిపింది ఎవరు?

1) లెబాన్ స్టెయిన్ 2) రోడాన్ 3) లూయిస్ 4) అందరూ

**60.** విస్తరణ ప్రభావాలవల్ల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నది ఎవరు?

1) సేన్ 2) రాబర్ట్ 3) మార్క్స్ 4) మిర్డాల్

**61.** ఆర్థికాభివృద్ధికి ప్లవన దశ కీలకమైంది అని తెలిపింది ఎవరు?

1) ఉల్‌హక్ 2) రోస్టోవ్ 3) ఒహ్లిన్ 4) ఎవరూకాదు

**62.** ముందు, వెనుక అనుబంధాలు ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపింది .......

1) హిర్షమన్ 2) కీన్స్ 3) లిండాల్ 4) ఎవరూకాదు

**63.** ప్రదర్శనా ప్రభావంవల్ల వినియోగంలో మార్పులు వస్తాయని తెలిపింది ........

1) డ్యూక్స్‌బర్గ్ 2) డ్యుసెన్‌బరి 3) లిండాల్ 4) ఎవరూకాదు

**64.** కిసాన్ క్రెడిట్ కార్డుల అమలుకు నూతన మార్గదర్శకాలు ఇవ్వడానికి ఏర్పాటైన కమిటీ ఏది?

1) బాసిన్ కమిటీ 2) ఖాసీం కమిటీ 3) బేసన్ బర్గ్ కమిటీ 4) ఏదీకాదు

**65.** ఆర్థికాభివృద్ధికి వేతన, వస్తు వ్యూహం కీలకమని అన్నది ఎవరు?

1) వకీల్ బ్రహ్మానంద 2) డాల్టన్ 3) పిగూ 4) ఎవరూకాదు

**66.** 'ధర విచక్షణ డిగ్రీలు' అనే భావనను ప్రవేశపెట్టింది ఎవరు?

1) ఎ.సి.రాబర్ట్ 2) ఎ.సి.పిగూ 3) మార్షల్ 4) ఎవరూకాదు

**67.** సమష్టి సప్లయి, డిమాండ్‌లే సార్థక డిమాండ్ అని పేర్కొన్నది ఎవరు?

1) స్మిత్ 2) రాబర్ట్ 3) మార్షల్ 4) కీన్స్

**68.** 'ఆదాయం పెరిగితే వినియోగం పెరిగినా ఆదాయం పెరిగినంత వినియోగం పెరగదు' అని తెలిపే సూత్రం .......

1) కీన్స్ – గుణకం 2) కీన్స్ – మానసిక వినియోగ సూత్రం

3) కీన్స్ – ఆదాయం 4) ఏదీకాదు

**69.** లాభాలకు కారణం మార్కెట్లోని అనిశ్చితే అని తెలిపింది?

1) ఎఫ్. హెచ్.నైట్ 2) రాబర్ట్ 3) వాకర్ 4) మార్షల్

**70.** 'అన్ని రంగాల్లో ఒకేసారి పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆర్థిక వృద్ధి సాధించవచ్చు' అని తెలిపే సిద్ధాంతం ఏది?

1) అసంతులిత వృద్ధి 2) సంతులిత వృద్ధి 3) నవకల్పనలు 4) ప్లవన దశలు

## జవాబులు

1-4; 2-4; 3-1; 4-2; 5-3; 6-2; 7-3; 8-3; 9-3; 10-1; 11-2; 12-4; 13-1; 14-1; 15-1; 16-3; 17-3; 18-4; 19-2; 20-3; 21-3; 22-4; 23-2; 24-4; 25-1; 26-4; 27-4; 28-1; 29-1; 30-1; 31-3; 32-1; 33-2; 34-1; 35-3; 36-2; 37-2; 38-1; 39-2; 40-2; 41-1; 42-4; 43-3; 44-3; 45-4; 46-2; 47-1; 48-1; 49-2; 50-2; 51-3; 52-2; 53-1; 54-3; 55-3; 56-1; 57-1; 58-2; 59-1; 60-4; 61-2; 62-1; 63-2; 64-1; 65-1; 66-2; 67-4; 68-2; 69-1; 70-2.

**రచయిత: దాసరి రాజేందర్**